ప్రజావాణికి 42 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 11 : కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 42 ఫిర్యాదులు వచ్చినట్లు జోనల్ కమిషనర్ అభిలాష తెలిపారు. మూసాపేట సర్కిల్‌లో 2, కూకట్‌పల్లి సర్కిల్‌లో 1, కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో 4, గాజులరామారం సర్కిల్‌లో 4, అల్వాల్ సర్కిల్‌లో 3, కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో 28 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదులన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి సోమవారం జోన్ ఆఫీస్‌లో ప్రజావాణి కొనసాగుతుందని.. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వెంకటేశ్వర దేవస్థానం ఈవోగా చంద్రారెడ్డి

మియాపూర్ , మార్చి 11 : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట రోడ్డు సెవెన్ హిల్స్ వేంకటేశ్వర దేవస్థానం నూతన ఈవోగా గుమ్మడి దల సుధాకర్ నియామకమయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ ఈవోగా పని చేస్తున్న సత్య చంద్రారెడ్డిని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు బదిలీ చేసారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన ఈవో పేర్కొన్నారు.

హామీలను అమలుచేసి.. చిత్తశుద్ధిని చాటుకోవాలి

- ఆడబిడ్డలకు తులం బంగారం ఎప్పుడిస్తారు..
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యేలు కృష్ణారావు, గాంధీ
- 266 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

కూకట్‌పల్లిలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యేలు కృష్ణారావు, గాంధీలు, ఎంఆర్‌ఓ స్వామి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 11 : దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేశారని.. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలతో ఆడబిడ్డల పెండ్లికి ఆర్థిక సహాయం అందించారని కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీలు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి ఎంఆర్‌ఓ కార్యాలయం ఆవరణలో కూకట్‌పల్లి మండల పరిధిలోని 266 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తాసీల్దార్ స్వామితో కలిసి వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కొనసాగిస్తూ... రూ.1,01,116 ఆర్థిక సహాయం అందించడంతో పాటు తులం బంగారం ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని.. ఆ తులం బంగారం ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. గతంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లలో ఆడబిడ్డలకు భోజనం పెట్టి గౌరవంగా అందించేవారమని.. నేడు మండల కార్యాలయంలో ఇవ్వాల్సి వచ్చిందన్నారు. మంచి పనిచేస్తే కాంగ్రెస్ పార్టీని అభినందిస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కోసం ఎవరికి రూపాయి కూడా లంచం ఇవ్వొద్దని.. ఎవరైన వేధిస్తే అధికారుల దృష్టికి..మా దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్‌కుమార్, పగడాల బాబురావు, మైనార్టీ జిల్లా నాయకుడు గౌసుద్దీన్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

కూకట్‌పల్లిలో బాధిత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసీ చెక్కును అందిస్తున్న బండి రమేశ్

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 11 : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని బాలాజీనగర్‌కు చెందిన మేడి ఊషయ్య(70) రక్తనాళాల సమస్యతో వైద్యశాలలో చేరగా.. అతనికి వైద్య ఖర్చుల కోసం మంజూరైన రూ.1.60 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసీ చెక్కును బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, శేరి సతీష్‌రెడ్డి, తూము వేణు, సంజీవ, మేకల మైకల్, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో బీఆర్ఎస్ విజయానికి కృషి

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్, సహచర ఎమ్మెల్యేలతో అరెకపూడి గాంధీ

మియాపూర్ , మార్చి 11: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ ఎన్నికలపై నిర్వహించిన సమావేశంలో సహచర ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ప్రకాష్ గౌడ్ , కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, మెతుకు ఆనంద్‌లతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. చేవెళ్లలో బీఆర్ఎస్ విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

- రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ముస్లింలకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుభాకాంక్షలు తెలిపారు.

మీదికుంట చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు జగదీశ్వర్‌గౌడ్, శ్రీకాంత్‌లు

చెరువుల సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

ఎమ్మెల్యే గాంధీ.. మీదికుంట చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కొండాపూర్, మార్చి 11 : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చెరువులు, కుంటల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఎమ్మెల్యే సీడీపీ నిధులు, ఫౌంటేన్ హెడ్ ది గ్లోబల్ స్కూల్, మాతృశ్రీనగర్ సంక్షేమ సంఘాలు సంయుక్తంగా చేపట్టిన మీదికుంట చెరువు సుందరీకరణ పనులకు సోమవారం ఆయన హాజరై మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు, మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... చెరువుల సుందరీకరణతో పాటు కబ్జాలకు గురికాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మీదికుంట చెరువు అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు ముందుకు వచ్చిన ఫౌంటేన్ హెడ్ ది గ్లోబల్ స్కూల్, మాతృశ్రీనగర్ సంక్షేమ సంఘాలను అభినందించారు. మేఘన ముసునూరి, అధికారులు పాల్గొన్నారు.

ఆర్ట్ గ్యాలరీలో ఎగ్జిబిషన్

కొండాపూర్, మార్చి 11 : మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో పలువురు కళాకారుల బృందం 'సెంటినెల్స్ ఆఫ్ హైదరాబాద్' పేరిట ప్రత్యేక ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ, వీసీ అండ్ ఎండీ డైరెక్టర్, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రదర్శనలో పలు ప్రాంతాల్లోని రాక్స్, చిత్రాలు ఆకట్టుకునేలా ఉన్నాయన్నారు. ప్రదర్శన ఈ నెల 11 నుంచి 13 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. సొసైటీ టూ సేవ్ ది రాక్స్ జనరల్ సెక్రటరీ ఫారూఖ్ ఖాద్రీ, పూసపాటి పరమేశ్వర్ రాజు పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు షేక్ చాంద్ పాషా, శివకుమార్‌ల ఆధ్వర్యంలో సోమవారం కొండాపూర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ ఏ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

– కొండాపూర్, మార్చి 11

పాఠశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలి

బాలానగర్, మార్చి 11 : బాలానగర్ డివిజన్, చెరబండరాజునగర్‌లో శిథిలావస్థలో ఉన్న పురాతన ప్రభుత్వ పాఠశాల భవనం స్థానంలో చేపట్టిన కొత్త భవన నిర్మాణ పనులను బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన..స్థానికులతో కలిసి పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం కోసం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ కంపెనీ సహకారంతో (సీఎస్ఆర్) ఫండ్ ద్వారా సర్వహంగులతో నూతన పాఠశాల భవన నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. పాఠశాల భవన నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సైట్ ఇంజినీర్ వంశీ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయండి..

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మంజులరెడ్డి

కొండాపూర్, మార్చి 11 : అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. సోమవారం ఆమె.. డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ ఎన్‌క్లేవ్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. పనులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ నాయకురాలు వరలక్ష్మి, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను కార్పొరేటర్‌కు కాలనీవాసులు విన్నవించారు. అనంతరం వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ.. కాలనీలో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. కాలనీకి డ్రైనేజీ లైను మంజూరైందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. డ్రైనేజీ పనులు పూర్తవగానే సీసీ రహదారులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కాలనీవాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

– మియాపూర్ , మార్చి 11

రోడ్డు విస్తరణ పేరుతో ఇబ్బందులకు గురిచేయవద్దు



ప్రజావాణిలో వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ జగన్

జగద్గిరిగుట్ట, మార్చి 11 : రోడ్డు విస్తరణ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ జగన్ కోరారు. జగద్గిరిగుట్ట పైప్‌లైన్‌రోడ్డులో విస్తరణ పనులకు సంబంధించి సోమవారం ఆయన ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. తరచూ దుకాణాల ముందు మెట్లు, గద్దెలను అధికారులు తొలగిస్తున్నారని,. దీంతో వ్యాపారాలకు ఇబ్బంది కలుగుతోందని తెలిపారు. అధికారిక చర్యలు ఉంటే ముందుగా నోటీసులు, పరిహారం ఇచ్చి అడ్డంకులు తొలగించాలని సూచించారు. అనంతరం జగద్గిరిగుట్ట భూదేవిహిల్స్ సీబ్లాక్‌లో డ్రైనేజీ సమస్యపై పరిశీలన చేపట్టారు. అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని స్థానికులకు తెలిపారు. స్థానికనేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు...

దుండిగల్ , మార్చి11: సూరారం పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకటేశంను సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అడ్వైజర్ చాంద్‌పాషా కలిశారు. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సత్కరిం చి పూలబొకే అందజేశారు. కార్యక్రమంలో యాసిన్,జావిద్‌బాబా,మహ్మద్ జాహంగీర్, ఎండీ, యూసుప్ తదితరులు పాల్గొన్నారు.

- **అల్లాపూర్ :** అల్లాపూర్ సీఐగా నియమితులైన వెంకట్‌రెడ్డిని సోమవారం స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్‌లు కలిసి పూలబొకే అందజేసి సన్మానించారు.

3.4 కేజీల గంజాయి పట్టివేత

కొండాపూర్, మార్చి 11 : మాదాపూర్ పోలీసులు, ఎస్‌ఓటీ బృందాలు నిర్వహించిన తనిఖీల్లో 3.4కేజీల గంజాయి పట్టుబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎస్‌బీఐ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కైత్లాపూర్ సిగ్నల్ సమీపంలోని అల్లాపూర్ వీవీనగర్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టగా ఒడిశాకు చెందిన గగన్ కుమార్ బెహరా నుంచి 1.9కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్నారు. దీంతో పాటుగా సిద్ధిక్‌నగర్‌లో నిర్వహించిన తనిఖీలో కుషాల్ ప్రధాన్, మితున్ ధాయ్‌ల నుంచి 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అదుపులోకి తీసుకున్న ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బాలానగర్, మార్చి 11 : ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని తలకు బలమైన గాయాలై చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.....ఫతేనగర్‌లో నివాసముండే నందుల నరేశ్ (36) ఎలక్ట్రికల్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా.. ఈ నెల 5 న రాత్రి 11.45 గంటల సమయంలో జీడిమెట్ల వైపు నుంచి బాలానగర్ వైపుకు హోండా ఆక్టివాపై వస్తుండగా డీమార్ట్ వద్ద అదుపుతప్పి డివైడర్ ఢీకొట్టాడు. ఈ ఘటనలో తలకు బలమైన గాయాలతో 108లో గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్, మార్చి 11 : తెలంగాణ రాష్ట్ర భవన,నిర్మాణ రంగాల కార్మిక ట్రేడ్ యూనియన్ 13వ వార్షికోత్సవం, బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను సోమవారం రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిన్నరావు మాట్లాడుతూ.. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందించనున్నట్లు వివరించారు.

హెచ్ఐవీ,ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై అవగాహన

హెచ్ఐవీ నిర్మూలనపై అవగాహన కార్యక్రమంలో మర్రి లక్ష్మణ్‌రెడ్డి ,తదితరులు

దుండిగల్, మార్చి 11 : తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జేఎన్‌టీయూ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ) కళాశాల జాతీయ సేవా పథకం సంయుక్తంగా హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎల్ఆర్ఐటీ కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అడిషనల్ డైరెక్టర్ డా.పి.ప్రసాద్, కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ డీన్ ప్రొఫెసర్ నరసింహారావు, జిల్లా ఐసీటీసీ సూపర్‌వైజర్ నాగరాజు, ఎంఎల్ఆర్ఐటీ డీన్ డాక్టర్ వి.రాధికా దేవి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాయిని ఉదయ్ రంజన్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ ..ఎయిడ్స్ లాంటి వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం చాలా అవసరమన్నారు. విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ తరపున అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పి. ప్రసాద్, కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ నరసింహారావులు తమ కళాశాలకు వచ్చి విద్యార్థులకు అవగాహన కల్పించడం, వ్యాధి నిర్మూలనకు పలు సూచనలు,సలహాలు ఇవ్వడం మంచి పరిణామమని అన్నారు. ఈ సందర్భంగా 24 సంవత్సరాలుగా పుట్టుకతోనే హెచ్ఐవీతో బాధపడుతున్న యువతి.. ఈ సమాజంలో తాను పడుతున్న బాధలు, అనుభవాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ రావు యూత్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ కో-ఆర్డినేటర్ జి.రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలి

భూగర్భడ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్లు శంభీపూర్‌క్రిష్ణ, నవిత , తదితరులు

దుండిగల్,మార్చి11: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, 10వ వార్డు, బహదూర్ పల్లిలోని టెక్ మహేంద్రా రోడ్డులో రూ. 23లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు సోమవారం స్థానిక కౌన్సిలర్ బొంగునూరి నవితతో కలిసి కత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దుండిగల్ మున్సిపాలిటీలోని అన్నివార్డుల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తున్నామని, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని,స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, గోపాల్‌రెడ్డి, భరత్‌కుమార్, సీనియర్ నాయకులు బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవీందర్ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కృష్ణయ్య, నాగరాజు, నాయుడు, అరవింద్, శ్రీనివాస్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా కెమికల్ డంపింగ్..

- వెదజల్లుతున్న దుర్వాసన
- ఇబ్బందుల్లో దుండిగల్ తండా -2 ప్రజలు

దుండిగల్ తండా-2 సమీపంలో డంప్ చేసిన వ్యర్థరసాయనాలు

దుండిగల్, మార్చి 11: పారిశ్రామికవాడల్లోని కెమికల్ వ్యర్థాలను యథేచ్ఛగా నాలాల్లోనూ, కుంటల్లోనూ డం పింగ్ చేస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా అర్ధరాత్రి సమయం లో కెమికల్‌ను డంపింగ్ చేయడంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతున్నది. ఇం త జరుగుతున్నా తమకేమి పట్టదన్నట్లు పీసీబీ అధికారులు కన్నెత్తి చూడడంలేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దుండిగల్ మున్సిపాలిటీలోని దుండిగల్ తండా -2 ప్రజల అవస్థలు ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నట్లుగా తయారయ్యింది. ఓ వైపు రాంకీ పరిశ్రమ వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతూ ప్రజలు దీర్ఘకాలిక రోగాలబారిన పడుతుండగా, కాజీపల్లి పారిశ్రామికవాడ నుండి విడుదలవుతున్న వ్యర్థ రసాయనాలను కెమికల్ మాఫియా గుట్టుచప్పుడు కాకుండా తండా సమీపంలోని ప్రజా ప్రయోజన స్థలా ల్లో ట్యాంకర్ల ద్వారా వదులుతుండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అడ్డగోలుగా వ్యర్థ రసాయనాలను డంపింగ్ చేస్తున్నా చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు సంబంధంలేనట్లు వ్యవహరించడం ప్రజలకు శాపంగా మారింది. కెమికల్ డంపింగ్ మాఫియాను అడ్డుకుని.. కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రచయిత్రి యాలమర్తి అనురాధకు పురస్కారం

అనురాధకు మెమొంటో అందజేస్తున్న వంగూరి చిట్టెన్‌రాజు

అల్లాపూర్, మార్చి 11 : వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా 30వ వార్షికోత్సవం సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కాకినాడ దంటు కళాక్షేత్రంలో ఈ నెల 9, 10వ తేదీలలో నిర్వహించిన అఖిల భారత తెలుగు సాహితీ సదస్సులో ప్రముఖ రచయిత్రి యాలమర్తి అనురాధకు మెమొంటో బహూకరించారు. ఈ పురస్కారాన్ని వంగూరి ఫౌండేషన్ చైర్మన్ వంగూరి చిట్టెన్‌రాజు అందజేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి

క్షీరాభిషేకం

బాలానగర్, మార్చి 11 : ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం పీఆర్సీ, 4 శాతం డీఏను ప్రకటించడం పట్ల ఆర్టీసీ కార్మికులతో కలిసి కేపీ డిపో వద్ద మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులు హరి వర్ధన్‌రెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్‌లు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం తరలింపు..

ఇద్దరు అరెస్టు

జగద్గిరిగుట్ట, మార్చి 11: రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టుచేసి.. 460 కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం..ఎల్లమ్మబండలో స్క్రాప్ వ్యాపారి సయ్యద్‌ఫాజిల్.. రేషన్ బియ్యాన్ని సేకరించి ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. ఇందుకు బియ్యాన్ని సేకరించేందుకు ఎల్లమ్మబండ ప్రాంతం జన్మభూమికాలనీకి చెందిన షేక్‌అమీర్ , షేక్‌హాజీలను నియమించుకుని జహీరాబాద్‌కు చెందిన విక్కీ అనేవ్యక్తి ద్వారా విక్రయిస్తున్నాడు. దీనిపై సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు సోమవారం అమీర్, హాజీలను ఎల్లమ్మబండలో పట్టుకున్నారు. రవాణాకు ఉపయోగిస్తున్న స్కూటర్‌తో పాటు 460కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రధాననిందితులు ఫాజిల్, విక్కీ పరారీలో ఉన్నారు. ఈమేరకు జగద్గిరిగుట్ట పీఎస్‌లో కేసునమోదైంది.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE: CHEVELLA RANGA REDDY DISTRICT:
O.S.NO. 681 OF 2023
Between:
BILLAKANTI NARESH and Others ... Plaintiffs
AND
S.VASU and Another ... Defendants
To,
D-1. S.Vasu S/o Venkataiah, Aged about 45 years, Occ: Business, R/o H.No.40-41, Kukatpally, Hyderabad-72.
D-2. Guntupally Aswardha Rama Rao S/o Butcheswara Rao, Aged about 60 years, Occ: Business, R/o # 202, Jyothi